నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

బుధవారం
29 జనవరి
2025
పేజీలు 8

గుంటూరు పల్నాడు



# జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కృషి

**జిల్లా ఇన్‌చార్జి మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి**
**ప్రభుత్వ పథకాలను సమర్ధవంతంగా అమలు చేయాలి**
**ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలి**
**జిల్లా సమీక్షా సమావేశంలో పాల్గొన్న మంత్రులు, ప్రజా ప్రతినిధులు**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు చేసి జిల్లాను అన్నిరంగాలలో సర్వతోముఖాభివృద్దిగా చేసి అగ్రగామిగా నిలిపేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కలసి పనిచేయాలని జిల్లా ఇన్ చార్జ్ మంత్రి మరియు పర్యాటక, సాంస్కృతిక , సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాలులో జరిగిన జిల్లా సమీక్షా సమావేశంలో జిల్లా ఇన్ చార్జ్ మంత్రి మరియు పర్యాటక, సాంస్కృతిక, సినియాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, పౌర సరఫరాలు , వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ , శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ, రాజ్యసభ సభ్యులు ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి, శాసనమండలి సభ్యులు కె ఎస్ లక్మణరావు, చంద్రగిరి ఏసురత్నం, టి. కల్పలతా రెడ్డి , మురుగుడు హనుమంతరావు, శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు, ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ , తెనాలి శ్రావణ కుమార్, గల్లా మాధవి, మహమ్మద్ నసీర్ అహ్మద్, సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ తేజ, నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా, అసిస్టెంట్ కలెక్టర్ స్వప్నిల్ పవార్ జగన్నాధ్ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో వ్యవసాయ అనుబంధ శాఖలు, ఇండస్ట్రీయల్, స్కిల్ డెవల్మెంట్, హౌసింగ్, జిల్లా నీటి యాజమన్య సంస్థ, రహదారులు భవనాలు శాఖ, వైద్యారోగ్య శాఖ, విద్యాశాఖ, మహిళా, శిశు సంక్షేమ శాఖ, డీఆర్డీఏ, మెప్మా, టూరిజం తదితర అజెండా అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్ చార్జ్ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నూతన విధానంతో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకువెళుతున్నారన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సహకారంతో ప్రభుత్వం రాజధాని పనులు త్వరలోనే పూర్తి చేస్తుందని దీనితో జిల్లాలోని ప్రజలా జీవన ప్రమాణాలు పెరుగుతాయన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని, **మిగతా 3వ పేజీలో**









# మంగళగిరిలో వంద పడకల ఆసుపత్రి

- **నిర్మాణానికి శరవేగంగా అడుగులు**
- **భవన నమూనాను పరిశీలించిన మంత్రి నారా లోకేష్**
- **త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం**

**తాడేపల్లి, మేజర్ న్యూస్ :** విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రాతినిధ్యం వహిస్తున్న మంగళగిరి నియోజకవర్గం చినకాకాని వద్ద వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి శరవేగంగా అడుగులు పడుతున్నాయి. ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రిని దేశంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. వంద పడకల ఆసుపత్రి భవన నిర్మాణంపై అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ప్రదర్శించిన ఆసుపత్రి భవన నమూనాను పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. మంగళగిరి నియోజకవర్గ ప్రజల దశాబ్దాల కల వంద పడకల ఆసుపత్రి. కూటమి ప్రభుత్వం వచ్చిన మూడు నెలల్లోనే ఆసుపత్రిని మంజూరు **మిగతా 3వ పేజీలో**

# ఆలపాటిని గెలిపిద్దాం

**కూటమి నేతలు, కార్యకర్తలకు మన్నవ పిలుపు**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు టీడీపి జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఉమ్మడి కృష్ణ – గుంటూరు జిల్లాల కూటమి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్ధి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మంగళవారం జరిగిన సభలో నిర్ణయించారు. ఆలపాటి విజయాన్ని కాంక్షిస్తూ సమావేశానికి హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ హాజరై సీనియర్ తెలుగుదేశం నేత ఆలపాటి రాజేంద్రప్రసాద్ను గెలిపించాలని కోరారు. మనమందరం సమైక్యంగా పనిచేసే ఆలపాటిని గెలిపించాల్సిన ఆవశ్యకతను వివరించారు. గుంటూరు టీడీపి జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఉమ్మడి కృష్ణ – గుంటూరు జిల్లాల కూటమి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్ధి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ గుంటూరు పశ్చిమ, తూర్పు నియోకవర్గాల కూటమి నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ పాల్గొన్నారు. ఈ సమావేశంలో మన్నవ మోహనకృష్ణ మాట్లాడుతూ... **మిగతా 3వ పేజీలో**




## అందరూ రక్తదానం చేయాలి

**విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్**



**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** రక్తదానం ప్రాణదానంతో సమాన మాని, విద్యార్థులు అందరూ రక్తదానానికి పూను కోవాలని విజ్ఞాన్స్ యూని వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ పిలుపునిచ్చారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో మంగళవారం విద్యార్థులు రక్తదానం చేశారు. యూనివర్సిటీలోని ఎన్ఎస్ఎస్ విభాగం, గుంటూరు జీజీహెచ్, నీడ్స్ బ్లడ్ బ్యాంక్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రతి రెండు సెకన్లకు ఎక్కడో ఓ చోట ఎవరో ఒకరికి రక్తం అవసరం అవుతూనే ఉన్నదని తెలిపారు. విద్యార్థులు తాము రక్తదానం చేయడంతోపాటు మిత్రులను కూడా ఈ మహత్తర కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని కోరారు. రక్తదానం చేశాక శరీరం తాను కోల్పోయిన రక్తాన్ని 48 గంటల్లోగా తిరిగి భర్తీ చేసుకుంటుందని వెల్లడించారు. రక్తాన్ని కృత్రిమంగా తయారుచేయలేమని, ఎవరైనా దానం చేస్తేనే లభిస్తుందని వెల్లడించారు. ప్రమాదాల సమయంలో బాధితులకు రక్తం అవసరం ఎంతో ఉంటుందని చెప్పారు. రక్తదానం వల్ల నేడు ఎంతో మందిని వైద్యులు బతికించగలుగుతున్నారని వెల్లడించారు. ఈ సందర్భంగా విజ్ఞాన్స్ యూనివర్సిటీ, విజ్ఞాన్స్ లారా, విజ్ఞాన్స్ ఫార్మసీ కాలేజికి చెందిన 552 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. అనంతరం రక్తదానం చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేసారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పీ.శ్రీనివాసబాబు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, ఎన్‌స్‌స్ విద్యార్థులు, పాల్గొన్నారు.

## నిరుద్యోగ సమస్య పరిష్కారానికి లైటింగ్ అభివృద్ధి సమస్త దోహదం



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభి వృద్ధి సమస్త ఆదేశాల మేరకు రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ సమస్యను రూపుమాపడానికి కృషి చేస్తోంది. దీనిలో భాగంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ మేళాలు నిర్వహించి ఉద్యోగాలు ఇప్పించడం జరుగుతోంది. పల్నాడు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఈ. తమ్మాజి రావు మంగళవారం మాట్లాడుతూ, నాక్ ట్రైనింగ్ సెంటర్, కార్మిక శాఖ కార్యాలయం ప్రాంగణం, కలెక్టర్ ఆఫీస్ దగ్గర, లింగంగుంట్ల, నరసరావుపేట, పల్నాడు జిల్లా లో జాబ్ డ్రైవ్ ను నిర్వింహించడం జరిగింది. ఈ జాబ్ డ్రైవ్ కు 4 కంపెనీలు హాజరు కాగా 103 మంది హాజరుఅయ్యారు అందులో 48 మంది ఉద్యోగాలకు ఏంపిక చేసినట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాకు ముఖ్య అతిథి, నాక్ ట్రైనింగ్ సెంటర్ ఏ.డి నరసింహారావు.మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ ఈ జాబ్ మేళ ను నరసరావుపేటలో నిర్వహించడం చాలా సంతోషకరం అని తెలిపారు నియామక పత్రలు అందుకున్న యువతకు అభినందలు తెలిపారు. వారు మరెఎన్నో ఉన్నత శిఖరాలను అందుకునే విధంగా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని తెలియ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది జిల్లా ప్లేస్మెంట్ అధికారి యం.రవీంద్రనాయక్, నరసరావుపేట స్కిల్ హబ్ కోఆర్డినేటర్ యం.వీరాంజనేయులు, జె.సురేష్ కంపెనీ హెచ్ఆర్ ప్రతినిధులు, సీడాప్ పీడీ నాగుల్ వై.పి ఇ.శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

## వినుకొండలో వైసీపీకి మరో ఎదురుదెబ్బ..



**వినుకొండ మేజర్ న్యూస్ :** నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త కొంజెటి నాగశ్రీను రాయల్ ఆదర్యంలో ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వర్లు చేతుల మీదగా వైస్సార్సీపీ సీనియర్ నాయకులు నంది కొండలు (జెకె)ని కండువ కప్పి జనసేన పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ అధికార ప్రతినిధి పారెళ్ళ అభిమన్యు, శావల్యాపురం మండల అధ్యక్షుడు అడపాల అనిల్ కుమార్, నూజెండ్ల మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి రజబాబు, బీసీ నాయకుడు తుమ్మ అనిల్ కుమార్, మండల కార్యదర్శి గణప రమేష్, గ్రామ అధ్యక్షుడు అడపాల చిరంజీవి, కొంజేటి లక్ష్మణరావు, అశోక్, తెల్ల మేకల రమేష్, రాజవరపు అనిల్, గోపి తదితరు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# అన్న క్యాంటీన్, సీఎంఆర్‌ఎఫ్‌కు దాతల విరాళాలు

**మంత్రి లోకేష్‌ను కలిసి చెక్కులు అందజేత**

**తాడేపల్లి, మేజర్ న్యూస్ :** పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్, ముఖ్యమంత్రి సహాయ నిధికి పలువురు దాతలు విరాళాలు అందజేశారు.మంగళవారం ఉండవల్లిలోని నివాసంలో నిర్వహించిన ప్రజాదర్బార్ లో మంత్రి లోకేష్ ను కలిసి చెక్కులు అందజేశారు. అన్న క్యాంటీన్ కు ఏలూరుకు చెందిన గుత్తా వెంకట కృష్ణారావు రూ.50వేలు, గుత్తా శారదాదేవి రూ.50వేలు, గుత్తా స్వరూపారాణి రూ.లక్ష విరాళం అందించారు. చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గానికి చెందిన జొన్నలగడ్డ శేఖర్ ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.10వేల చెక్కును అందజేశారు. కష్టకాలంలో ఉన్నవారిని ఆదుకునేందుకు, అన్న క్యాంటీన్ కు చేయూత ఇచ్చేందుకు ముందుకు వచ్చిన వారిని ఈ సందర్భంగా మంత్రి లోకేష్ అభినందించారు.




# ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన కలెక్టర్



**గుంటూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు నెల వారి తనిఖీలలో భాగంగా సోమవారం ఉదయం గుంటూరు కలక్టరేట్ ఆవరణలోని ఇవియంలు భద్రపరిచిన గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ తనిఖీ చేసారు. సీసీ టీవి పనితీరు, అగ్నిమాపక పరికరాలను పరిశీలించారు. గోడౌన్ వద్ద భద్రత సిబ్బంది లాగ్ బుక్ ను పరిశీలించారు. అగ్నిమాపక పరికరాలపై ఎక్స్ పైరీ తారీఖు దగ్గర పడుతున్నందున సకాలంలో తగు చర్యలు తీసుకోవాలని జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీనివాస రెడ్డిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఇవియంల భద్రత విషయంలో రాజీపడకుండా అవసరమైన అన్ని భద్రతా చర్యలు పకడ్బందీగా చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఫిరంగిపురం మండలం రేపూడి గ్రామంలో వ్యవసాయ మార్కెట్‌లో వీవీపాట్స్ భద్రపరచిన గోడౌన్ ను డిప్యూటీ కలెక్టర్ గంగరాజు (ఇన్ చార్జ్ గుంటూరు ఆర్డీఓ) సీసీ టీవీ పనితీరు, అగ్నిమాపక పరికరాలను పరిశీలించారు. వీవీప్యాట్స్ భద్రత విషయంలో అవసరమైన అన్ని భద్రతా చర్యలు పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు సూచించారు. కలక్టరేట్ ఇవియం ల పరిశీలనలో డిఆర్ఓ షేక్. ఖాజావలి, డిప్యూటీ కలెక్టర్ గంగరాజు (ఇన్ చార్జ్ గుంటూరు ఆర్డీఓ), జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీనివాస రెడ్డి, ఈఈ ఆర్ అండ్ బి విశ్వనాథ రెడ్డి, కలక్టరేట్ హెచ్ సెక్షన్ పర్యవేక్షకులు మల్లేశ్వరి , ఫిరంగిపురం వీవీపాట్స్ పరిశీలనలో ఫిరంగిపురం తహశీల్దార్ జె. ప్రసాద రావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## 3వంతెనల పనులను రైల్వే, జిఎంసి అధికారులతో పరిశీలించిన కమిషనర్



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలోని డొంక రోడ్ 3 వంతెనల వద్ద రైల్వే శాఖ చేపట్టిన నూతన ట్రాక్ ఎక్స్ టెన్షన్ పనులు ఫిబ్రవరి 10 నాటికి పూర్తి చేయాల్సినదేనని, ఇప్పటికే ట్రాఫిక్ రద్దీతో నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు రైల్వే అధికారులకు స్పష్టం చేశారు. సోమవారం కమిషనర్ 3 వంతెనల దగ్గర జరుగుతున్న పనులను రైల్వే, జిఎంసి ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేందుకు చేపట్టాల్సిన చర్యల పై తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గతేడాది నవంబర్ 25 నుండి డొంక రోడ్ వద్ద 3 వంతెనల మార్గంలో రైల్వే శాఖ ట్రాక్ ఎక్స్ టెన్షన్ కోసం రాకపోకలు నిలుపుదల చేశామన్నారు. ఫలితంగా అరండల్ పేట, శ్రీనగర్, గుంటూరు వారితోట, డొంక రోడ్ తదితర ప్రాంతాల ప్రజలు కొత్తపేట, బస్టాండ్, ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. త్వరలో శంకర్ విలాస్ ఆర్‌ఓబి పనులు ప్రారంభం కానున్నందున పనులను ఫిబ్రవరి 10 నాటికి పనులు పూర్తి చేసేలా రైల్వే ఇంజినీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పర్యటనలో రైల్వే డిప్యూటి చీఫ్ ఇంజనీర్ నోయల్, జిఎంసి యస్.ఈ నాగమల్లెశ్వర రావు, ఈఈ సుందర్రామిరెడ్డి, డిఈఈ కళ్యాణరావు పాల్గొన్నారు.

## ఒకటి నుంచి రీసర్వే : తహశీల్దార్ ఫణీంద్ర



**దుర్గి, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా, దుర్గి మండలకేంద్రంలో రీసర్వే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల తహసీల్దార్ ఫణీంద్ర కుమార్ ఆయన మాట్లాడుతూ గ్రామ కంఠన ప్రకారం భూములను సర్వే చేసి సంబధిత రైతులకు సర్వే నంబర్ లను కేటాయిస్థము అని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఫణింద్ర కుమార్, విఆర్ ఓలు మరియు విఆర్‌ఎలు, సర్వేయర్‌లు పాల్గొన్నారు.

## విద్యుత్ అదాలత్‌లో సమస్యల పరిష్కారం

**తెనాలి, మేజర్ న్యూస్ :** కన్స్యూమర్ గ్రీవెన్స్ రెసిడెన్షియల్ ఫోరం (సీజీఆర్ఎఫ్) విజయవాడ ఆధ్వర్యంలో తెనాలిలో మంగళవారం విద్యుత్ అదాలత్, అవగాహన సదస్సు నిర్వహించారు. సీజీఆర్ఎఫ్ చైర్మెన్ విక్టర్ ఇమ్మానుయేల్ ఫోరం సభ్యులు, తెనాలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వివి చిరంజీవిలు ఈ సదస్సులో పాల్గొన్నారు. విద్యుత్ వినియోగదారులు 11 ఫిర్యాదులను అధికారులకు అందించారు. పిర్యాదులను సీజిఆర్ఎఫ్ చైర్మెన్ సమక్షంలో పరిష్కరించారు. కార్యక్రమంలో విద్యుత్ వినియోగదారులు, అధికారులు పాల్గొన్నారు.

# పశువులకు నట్టల నివారణ మందు పంపిణీ



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకము సౌజన్యంతో ది.20.01.2025 నుండి ది.31.01.2025 వరకు జరుగుచున్న పశు వైద్య శిబిరములలో భాగముగా ఈరోజు అనగా ది.28.01.2025 న వెటర్నరీ పాలీ క్లినిక్ గుంటూరు వారు గుంటూరు పట్టణము నెహ్రూనగర్ లోని గోసంరక్షణ సంఘం వారి గోశాలలో నట్టల నివారణ కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 656 ఆవులకు 155 దూడలకు నట్టల నివారణ మందు త్రాగించారు. ఈ కార్యక్రమాన్ని గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే మహమ్మద్ నజీర్ అహ్మద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. ఓ. నరసింహారావు గారు, వెటర్నరీ పాలీ క్లినిక్ డిప్యూటీ డైరెక్టర్ డా. ఎం. రత్నజ్యోతి గారు, డివిజనల్ డిడి డా.కె.వి.వి. సత్యనారాయణ , శివరాం -రాష్ట్ర జంతు సంరక్షణ సంఘ అధ్యక్షులు, నెహ్రూనగర్ గోసంరక్షణ సంఘం వైస్ ప్రెసిడెంట్ యార్లగడ్డ వీర శేఖర్ గారు, నెహ్రూనగర్ గోసంరక్షణ సంఘం కార్యనిర్వాహణ కార్యదర్శి-రాజు , పాటిబండ్ల బలరాం -జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు, వేములకొండ శ్రీనివాసరావు -జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు, సోమశేఖర్ - డివిజన్ ప్రెసిడెంట్ , బత్తిన శేఖర్ గౌడ్,-గౌడ సాధికార జిల్లా అధ్యక్షులు కూడా పాల్గొన్నారు. డాక్టర్ రత్నజ్యోతి , మాట్లాడుతూ గుంటూరు పట్టణంలో పశువైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని ఈ శిబిరాలలో రక్త పరీక్షలు పేడ పరీక్షలు చేస్తూ తగు చికిత్స చేస్తున్నామని తెలియజేశారు. పశువ్యాధి నిర్ధారణ ప్రయోగశాల వారు నమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహించారు. అసిస్టెంట్ డైరెక్టర్స్ డా . యల్. నాగేశ్వరావు , డా. పి. చక్రవర్తి , డా. జగదీష్ బాబు గారు, డివిజనల్ ఏడి ఆర్. శ్రీనివాసరావు , ఏ.డి.డి.యల్ డా. లావణ్య , పారా సిబ్బంది అటెండర్స్ ఈ శిబిరంలో పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించండి ప్రాణాలను కాపాడుకోండి




- కార్లు నడిపే వారు ప్రతి ఒక్కరు సీటు బెల్టు ధరించాలి
- మద్యం సేవించి వాహనాలు నడపరాదు
- సాగర్ సిమెంట్స్ విభాగాధిపతి సుబ్బారావు

**దాచేపల్లి,మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం గామాలపాడు శివారులోని ఆంధ్ర సిమెంట్స్ లిమిటెడ్, (సాగర్ గ్రూప్) ఆధ్వర్యంలో 36వ జాతీయ రహదారి భద్రతా మాసొత్సవం -2025 కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం 36వ జాతీయ రహదారి భద్రత మాసొత్సవాలలో భాగంగా దాచే పల్లిలో36వ జాతీయ రహదారి భద్రత అవగాహన ర్యాలీ నారాయణ పురం ఆర్%aబి బంగ్లా సెంటర్ నుండి కారంపూడి బస్టాండ్ వరకు నిర్వహించడం జరిగింది. అదేవిధంగా జాతీయ రహదారిపైఫ్యాక్టరీ సిబ్బంది మానవహారం నిర్వహించి రోడ్డు భద్రత పై శపథం చేసి,రోడ్డు నియమాలు వివరించడం జరిగింది. అనంతరం ఫ్యాక్టరీ విభాగ అధిపతి సుబ్బా రావు మాట్లాడుతూ, ప్రతి ఒక్క పౌరుడు రహదారి భద్రతా నియమాలను పాటించాలిఅని, రోడ్డు ప్రమాదాలకు మితిమీరిన వేగం, నిబంధనలను పాటించకపోవడం వల్లనే ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ఆయన తెలిపారు. ప్రతి ఒక్క వాహనదారుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు వాహనం రిజిస్ట్రేషన్ పత్రాలు తప్పనిసరిగా దగ్గర వుంచు ఆయన సూచించారు. వాహన దారులు మద్యం సేవించి వాహనంనడిపి మీ కుటుంబాలను రోడ్డుపాలు చేయవద్దని, మద్యం సేవించి వాహనాలు నడిపితే ప్రభుత్వ అధికారులు కఠిన చర్యలు తీసుకుంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో దాచేపల్లి ఎస్సై సౌందర్ రాజన్ , జాతీయ భద్రత వారోత్సవ అవగాహన ర్యాలీలో పాల్గొని వాహన చోదకులను, పౌరులను, ఉద్దేశించి రోడ్డు భద్రత గురించి వివరించడం జరిగింది. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, భారత దేశ చట్టంలో కొత్తగా వచ్చిన నియమ, నిబంధనలను తనదైన శైలిలో వివరించడం జరిగింది. వాహన దారులు ప్రతి ఒక్కరు ప్రతిజ్ఞలో పాల్గొని తమవంతుగా రోడ్డు భద్రత నియమాలను పాటిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేఫ్టీ మేనేజర్ సంజయ్ కుమార్ సింగ్,వేణు,రామకృష్ణ, హెచ్వోడీలు నరేందర్ రెడ్డి,శంకర్ నారాయన రెడ్డి,గణేశ్,నాగభూషణం, నరసింహులు, వీర ప్రకాశ్,శ్రీకాంత్ లక్ష్మీ రెడ్డి,కొండా రెడ్డి, ఉద్యోగులు, కార్మికులు, సేఫ్టీ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పెదకాకాని పీహెచ్‌సీని సందర్శించిన సెంట్రల్ లెప్రోసి టీం




**పెదకాకాని, మేజర్ న్యూస్ :** ఈనెల 20వ, తేదీ నుండి ఫిబ్రవరి 2 వరకు జరిగే లేప్రోసి సర్వే గ్రామ, గ్రామంలో ఆశాలు, ఏఎన్ఎంలు ఇంటింటికి తిరిగి కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించి వారిని వైద్యాధి కారికి చూపించి పిల్లలు వాడి వ్యాధిని తగ్గిస్తారు. ఈ కార్యక్రమం సక్రమంగా జరుగుతుందో లేదో చూడడానికి ఢిల్లీ నుండి సెంట్రల్ అప్రోసి టీం పెదకాకాని పిహెచ్‌సినీ మంగళవారం దర్శించారు. క్షేత్రస్థాయిలో రికార్డు, రిజిస్టర్లు పరిశీలించి సలహాలు, సూచనలు సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో కృష్టివ్యాధి రహితంగా భారతదేశంగా చేయాలని, అందుకు అందరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎల్ సి డి సి సెంట్రల్ లేప్రోసి నోడల్ అధికారి డాక్టర్.రంగనాథ్, జాతీయ లెప్రోషి ఎరాడికేషన్ ప్రోగ్రాం కన్సల్టెంట్ డాక్టర్ అక్షిత్ పురోహిత్, ఏపీ స్టేట్ బృందంలో సత్యవతి, జావిద్, ఉపేంద్ర, జిల్లా అధికారులు జిల్లాల లేప్రోసి, ఎయిడ్స్ టీవీ అధికారి డాక్టర్.శ్రీనివాసులు , జిల్లా న్యూక్లియర్ వైద్యాధికారి డాక్టర్.లక్కమ్మ నాయక్, డిపిఎంఒ, పి. హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ జె.సింధూర, సూపర్వైజర్ పుసులూరు శ్రీను, డిపిఎంఓ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కృషి

(మొదటి పేజీ తరువాయి)

వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని అధికారులను ఆదేశించారు. కౌలు రైతుల రక్షణ కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తుందని త్వరలోనే ప్రభుత్వం కౌలు రైతుల కోసం కొత్త చట్టం తెస్తుందన్నారు. సీసీఆర్సీ కార్డులు ఉన్న కౌలు రైతులకు రుణాల విషయంలో బ్యాంకర్లు రైతులకు రుణాలు ఖచ్చితంగా మంజూరు చేయాలని, మార్చి 15లోగా కౌలు రైతు రుణాలకు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేయాలన్నారు. గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చాలా ప్రాంతాలనుండి వైద్యం కోసం వచ్చే పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడంలో వైద్యులు కృషి చేయాలన్నారు. జిల్లాలో గుంతలరహిత రహదారులను తీర్చిదిద్దేందుకు మంజూరు చేసిన పనులకు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాది కల్పించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం జారీ చేసిన ఇండస్ట్రీయల్ పాలసీ పై అవగాహన కల్పించేలా పరిశ్రమల శాఖ అధికారులు కార్యక్రమాలు రూపొందించాలన్నారు. కృష్ణా, గుంటూరు, ప్రకాశంలో నిర్వహించే రీజినల్ సెమినర్ లో జిల్లా సమగ్ర పర్యాటక అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ సీసీఆర్సీ కార్డులు ఇచ్చిన వారందరికీ రుణాలు మంజూరు చేసేలా నియోజకవర్గంవారీగా డ్రైవ్ చేపట్టాలన్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా చేసే వారిని ఉక్కుపాదం తో అణచివేసేలా కేసులు నమోదు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా ఎస్పీలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసారన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్ పథకంపై మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 1.48 కోట్ల తెల్ల రేషన్ కార్డులు, 1.55 కోట్ల గ్యాస్ కనెక్షన్ లు ఉన్నాయన్నారు. వీటిని అనుసంధానం చేయకపోవడం వల్ల 8 లక్షల గ్యాస్ కనెక్షన్ లు అధికంగా ఉన్నట్లు గుర్తించామన్నారు. గుంటూరు జిల్లాలో 3.83 లక్షల ఉచిత గ్యాస్ సిలిండర్ లు పంపిణీ చేశామన్నారు. శాసన మండలి చీఫ్ విప్ పంచుమూర్తి అనురాధ మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మంగళగిరి నియోజకవర్గం పరిధిలో రైతులకు సాగునీరు సక్రమంగా అందించేలా కె డబ్ల్యు కెనాల్ మరమ్మత్తులు పనులు చేపట్టాలన్నారు. మంగళగిరి నియోజకవర్గంలోని రహదారుల మరమ్మత్తు పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ మాట్లాడుతూ కౌలు రైతులకు రుణాలు మంజూరు చేసేలా లీడ్ బ్యాంక్ మేనేజరు, వ్యవసాయశాఖ బ్యాంకర్లను సమన్వయం చేసుకొని నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలన్నారు. సమావేశంలో చర్చించిన అంశాలపై అధికారులు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోని నివేదికలు అందించాలన్నారు. రాజ్యసభ సభ్యులు ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి మాట్లాడుతూ శాఖల వారీగా ప్రాధాన్యత అంశాలపై ప్రత్యేకంగా సమావేశాలు ఏర్పాటు చేస్తే సాధ్యమైనంత వరకు సమస్యలు పరిష్కరించా లన్నారు. శాసన మండలి సభ్యులు కెవస్ లక్ష్మణ రావు మాట్లాడుతూ కౌలు రైతులకు బ్యాంకులు రుణాలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారుజ అభ్యంతరం లేని భూముల్లో నివాసాలు పట్టాలు ఇవ్వాలని, బీ ఫారమ్ స్థలాలకు పట్టాలు ఇవ్వాలన్నారు. శంకర్ విలాస్ బ్రిడ్జ్ నిర్మాణ సమయంలో నగరంలో ట్రాఫిక్ రద్దీ లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. శాసన మండలి సభ్యులు చంద్రగిరి ఏసురత్నం రేషన్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేకంగా పౌర సరఫరాలో విజిలెన్స్ విభాగాన్ని బలోపేతం చేయాలన్నారు. శాసన సభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ మాట్లాడుతూ దీపం 2 పథకంలో నగదు జమలో ఇబ్బందులను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మార్కెటింగ్ కమిటీలోని గౌడన్లను మరమ్మత్తులు చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. శాసన సభ్యులు తెనాలి శ్రావణ కుమార్ మాట్లాడుతూ తాడికొండ నియోజకవర్గం పరిధిలోని నాగార్జున సాగర్ కెనాల్ మరమ్మత్తు పనులు నిర్వహించాలన్నారు. శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ ఎండీయూ వాహనాలు వచ్చిన తరువాత రేషన్ బియ్యం అక్రమ రవాణా ఎక్కువైందని, గతంలో ఉన్న విధంగా రేషన్ షాపుల్లోనే బియ్యం పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మౌలిక సౌకర్యాలు లేని హౌసింగ్ లే అవుట్లలో మంజూరు చేసిన ఇంటి పట్టాలు, నిర్మాణాలు ప్రారంభించన ఇళ్ళ పట్టాలను రద్దు చేసి ప్రభుత్వం నూతనంగా జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం పట్టణ ప్రాంతాల వారికీ రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల వారికీ మూడు సెంట్లు స్థలం అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. శాసన సభ్యులు మహ్మద్ నజీర్ అహ్మద్ మాట్లాడుతూ కామన్ ఫెసిలిటీ సెంటర్లు ఏర్పాటుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ప్రభుత్వ వాటాను పీపీపీ విధానంలో అందించే అవకాశాలను పరిశీలించాలన్నారు. సమావేశం అనంతరం జిల్లా ఇన్ చార్జ్ మంత్రి కందుల దుర్గేష్ విలేకరులతో మాట్లాడుతూ జిల్లా సమీక్ష సమావేశంలో వ్యవసాయం, విద్యా, వైద్యం, ఆరోగ్యం , హౌసింగ్, రహదారులు తదితర అంశాలపై పూర్తిస్థాయిలో ప్రజాప్రతినిధులతో చర్చించామన్నారు. ప్రజాప్రతినిధులు తెలియచేసిన పలు అంశాలు, సూచనలను పరిష్కార దిశగా స్పష్టమైన కార్యాచరణ రూపొందించుకొని జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఖాజావలి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వైద్యుల నిర్లక్ష్యంతో యువతీ మృతి.. బంధువుల ఆందోళన



**తెనాలి, మేజర్ న్యూస్ :** వైద్యుల నిర్లక్ష్యం కారణంగా యువతి మృతిచెందడంపై ఆమె బంధువులు డీఎస్పీ కార్యాలయం వద్ద ఆందోళన మంగళవారం నిర్వహించారు. యువతి మృతికి కారకులైన వైద్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. తెనాలి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి మంగళగిరి మండలం ఎర్రబాలెంకు చెందిన గాజుల పావని మృతి చెందిందంటూ బంధువులు ఆందోళనకు దిగారు. 32 ఏళ్ల పావని ఈ నెల 24వ తేదీన తెనాలి ప్రభుత్వ వైద్యశాలలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ జరిగింది. అయితే ఆపరేషన్ వికటించి గాజుల పావని మృతి చెందిందని బంధువులు మంగళవారం తెనాలి డిఎస్పీ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. ఆపరేషన్ సమయంలో చిన్న ప్రేగుకు, యూరినరీ బ్లాడర్ కు గాయం చేసి వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని వారు ఆరోపించారు. పావని శరీరం ఒక్క రోజు వ్యవధిలోనే విషితుల్యమై సెప్టిసీమియా కారణంగా షాక్ లోకి వెళ్లిందని వాపోయారు. వెంటనే గుంటూరు ఆస్పత్రికి తీసుకెళ్లిన ఫలితం లేక మృతి చెందిందని, ఆపరేషన్ చేసిన డాక్టర్ పై చర్యలు తీసుకుని, మహిళ కుటుంబానికి న్యాయం చేయాలని డిఎస్పీ కార్యాలయం వద్ద నినాదాలతో డిమాండ్ చేశారు.

## పొలాల్లో గుర్తు తెలియని మృతదేహం



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** మండలంలోని కొత్తపల్లి గ్రామ సమీపంలోని పొలాల్లో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని రైతులు మంగళవారం ఉదయం చూశారు. పొలాలకు వెళ్ళినవారు బురదలో కూరుకుపోయి ఉన్న మృతదేహాన్ని చూసి, పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై మణి కృష్ణ ఘటన స్థలాన్ని పరిశీలించి, వివరాలు సేకరిస్తున్నారు. మృతదేహాన్ని చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అక్కడికి పెద్ద సంఖ్యలో వచ్చారు.

## మహిళపై దాడి చేసిన యువకుడు



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల రూరల్ గుత్తికొండ శివారులోని అడవిలోనికి బాధితురాలు అయిన తమ్మిశెట్టి గ్రీష్మ వయసు సుమారు 21 సంవత్సరం ను (ఎస్టి ఎరుకల నకరికల్లు గ్రామం, మండలం) తీసుకెళ్లిన ముద్దాయి కొమ్మెర మల్లికార్జున రావు వయ సుమారు 21 సం" ( వడ్డెర బీసీ, ఆదినారాయణ కాలనీ కారంపూడి మండలం) వీరిద్దరూ బీఫార్మసీ ఫైనల్ ఎ.ఎం రెడ్డి కాలేజీ నరసరావుపేట నందు చదువుతున్నట్లు, టెన్త్ క్లాస్ చదివేటప్పుడు బాధితురాలు అమ్మమ్మగారి ఊరైన కారంపూడి వెళ్లినప్పుడు ముద్దాయితో పరిచయం ఏర్పడి అప్పటినుండి ఇద్దరూ ప్రేమించుకున్నట్లు, ఆ క్రమంలో గత రెండు నెలల నుండి బాధితురాలు వేరే వారితో మాట్లాడుతుందని అనుమానంతో ముద్దాయి మల్లికార్జునరావు ఆమెను పథకం ప్రకారం పిలిపించుకొని గొడవపడి కర్ర తీసుకొని కొట్టగ గాయాలతో స్పృహ తప్పి పడి ఉన్న ఆమెను చికిత్స నిమిత్తం పిడుగురాళ్ల పోలీసు వారు 108 వాహనంలో ఆసుపత్రికి పంపడం అయినది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నట్లు తెలిపారు.

## మంగళగిరిలో వంద పడకల ఆసుపత్రి

(మొదటి పేజీ తరువాయి)

చేయడం జరిగింది. దేశంలోనే అత్యుత్తంగా ఉండేలా ఆసుపత్రిని తీర్చిదిద్దాలి. ఆసుపత్రి భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ది భార్గవ్ గ్రూప్ ఎండీ ఏ.భార్గవ్, డీజీఎమ్ కిషోర్, సీనియర్ ఇంజనీర్ అనిల్, ఏపీఎమ్ఎస్ఐడీసీ(ఆంధ్రప్రదేశ్ వైద్య విద్య, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ) ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, వీసీ అండ్ ఎండీ పీఎస్ గిరీష, వాస్తు కన్సల్టెంట్ జయరామిరెడ్డి, ఏపీఎమ్ఎస్ఐడీసీ సీఈ కె.శ్రీనివాసరావు, ఎస్ఈ వి.చిట్టిబాబు, ఈఈ సీవీ రమణ, డీఈఈ ఎమ్.హనుమంతరావు నాయక్, ఏఈ జి.గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలపాటిని గెలిపిద్దాం

(మొదటి పేజీ తరువాయి)

గుంటూరు పశ్చిమ, తూర్పు కూటమి అభ్యర్థిగా బలపరిచిన రాజేంద్రప్రసాద్ సీనియర్ నాయకులని మంత్రిగా పనిచేసిన అనుభవం ఉండి సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తి అని అన్నారు. ఇలాంటి అనుభవం ఉన్న వ్యక్తిని గెలిపించుకోవడం మన అందరి బాధ్యతని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పట్టించుకోకుండా కాలయాపన చేశారన్నారు. కూటమి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్.ని భారీ మెజారిటీతో గెలిపించాలని మన్నవ మోహనకృష్ణ కూటమి నేతలు, కార్యకర్తలను కోరారు.

## కౌలు రైతుల కోసం సమగ్రమైన కౌలు చట్టం తీసుకురావాలి



**పెదకాకాని, మేజర్ న్యూస్ :**

కౌలురైతుల రక్షణ, సంక్షేమం కోసం తక్షణమే సమగ్రమైన కౌలుచట్టం తీసుకు రావాలని ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఏఐటియుసి ఆఫీసులో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జమలయ్య మాట్లాడుతూ ఎన్నికల ముందు కౌలు రైతులను అదుకునేందకు సమగ్రమైన నూతన కౌలురైతు చట్టాన్ని తీసుకొచ్చి అన్ని రకాలుగా కౌలు రైతులను ఆదుకుంటామని వాగ్దానం చేసి ఆచరణలో రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందన్నారు. కౌలురైతు చట్టం గురించి ప్రస్తావించకపోవడం బాధాకరమని కౌలురైతులను మోసగించడం సరైంది కాదన్నారు. కౌలురైతులకు చట్టం లేకపోవడం వల్ల గుర్తింపు కార్డులు పొందలేక పోతున్నారన్నారు. కార్డు లేకపోవటం వల్ల ఈ క్రాప్ బుకింగ్ చేసుకోలేకపోతున్నారని, దీంతో రైతులు పండించిన పంటలను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలల్లో అమ్ముకోవడానికి అవకాశం లేకుండా పోయి నష్టపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు కంజుల విఠల్ రెడ్డి, ఏఐటియుసి జిల్లా నాయకులు పుప్పాల సత్యనారాయణ, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## స్టడీ మెటీరియల్‌ను అందజేసిన ఎస్టియు దుగ్గిరాల మండల శాఖ

**దుగ్గిరాల,మేజర్ న్యూస్**

దుగ్గిరాల గ్రామంలోని బాలికోన్నత పాటశాల ఉపాధ్యాయులకు ఎస్టీయూ దుగ్గిరాల మండల శాఖ ఆధ్వర్యంలో ఎస్ ఎస్ టి స్టడీ మెటీరియల్ బుక్స్ ను మంగళవారం అందజేసినట్లు పాఠశాల ఉపాధ్యాయుల బృందం తెలిపారు .. బాలికోన్నత పాఠశాల ఉపాధ్యాయులకు ఏడు ఎస్. ఎస్ సి స్టడీ మెటీరియల్ బుక్స్ ను బహుకరించినందుకు పాఠశాల ఉపాధ్యాయులు ఎస్టియు మండల శాఖకు పాఠశాల హెచ్ఎం ఎస్ శోభా దేవి మరియు ఉపాధ్యాయుల బృందం. ధన్యవాదాలు తెలిపారు.



# 80 మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ

**-మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మహిళలు**



**మంగళగిరి, మేజర్ న్యూస్:**

మానవవనరులు, ఐటి, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా మంగళగిరి టౌన్, రూరల్ మండలంలో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న 80 మంది మహిళలకు మంగళవారం ఉచితంగా కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ చేశారు. 68వ బ్యాచ్‌లో 60రోజుల పాటు శిక్షణ పొందిన మహిళలకు టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్‌భవన్‌లో నియోజక వర్గ తెలుగు మహిళలు కుట్టుమిషన్లు అందజేశారు. కుట్టు మిషన్లు అందుకున్న లబ్ధిదారులు మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి మాట్లాడుతూ మంత్రి నారాలోకేష్ స్త్రీశక్తి ద్వారా నియోజకవర్గంలోనే పేద మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిటిడి పాలక మండల సభ్యులు తమ్మిశెట్టి జానకి దేవి, రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య, మంగళగిరి పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఊట్ల దుర్గా మల్లేశ్వరి, మంగళగిరి మండల తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి అప్పల శాంతి, మంగళగిరి పట్టణ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి వాసా పద్మ, మంగళగిరి నియోజకవర్గ తెలుగు మహిళ అధికార ప్రతినిధి ఎలమంచిలి పద్మజ, మంగళగిరి పట్టణ తెలుగు మహిళ కార్యదర్శి ఉడత లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## గర్భస్థ శిశువును కాపాడుకొందాం

▸▸ లింగనిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం

▸▸ ప్యానల్ న్యాయవాది, దివ్వెల శ్రీనివాసరావు



**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :**

గర్భస్థ శిశువును కాపాడుకోవటం మన అందరి బాధ్యతని, లింగ నిర్ధారణ చట్టారీత్యా నేరమని ప్యానల్ న్యాయవాది దివ్వెల శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు మండల న్యాయ సేవాధికార కమిటీ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. పుట్టబోయే శిశువు ఆడ లేదా మగ శిశువు అనేది ముందుగానే తెలుసుకొని ఎక్కువ శాతం ఆడ శిశువు అని నిర్ధారణ అయితే అబార్షన్ చేయించటం జరుగుతుంది. దీనివలన ఆడ శిశువు అయితే వివక్ష చూపటం జరుగుతుంది. అందువలన దీన్ని రూపుమాపాలి అని ప్రత్యేక చట్టం ఏర్పాటు చేయటం జరిగింది.అలా చేసిన స్కానింగ్ సెంటర్స్ పై, డాక్టర్లు, సంబధిత వ్యక్తుల ఫై కేసులు నమోదు చేయబడుతుంది. అంతేకాకుండా అబార్షన్ చేపించినా అలాంటి వ్యక్తులు, డాక్టర్ల పై మరియు ప్రోత్సహించిన వారిపై కేసులు నమోదు చేయబడుతుంది అని,5 సంవత్సరాలు జైలు శిక్ష ,లక్ష రూపాయిలు జరిమాన విధించ బడును అని దివ్వెల శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ షేక్ సుభాని లు పాల్గొన్నారు.

# పొగాకు బార్ని దగ్ధం

▸▸ రూ. 4 లక్షల విలువైన పొగాకు పంట నష్టం

**నూజెండ్ల, మేజర్ న్యూస్:**

మండలంలోని పువ్వాడ గ్రామపంచాయతీలో గల కొత్త కొత్త పాలెం గ్రామంలో అనుమోలు రమణారెడ్డి పొగాకు బార్ని ఖాళీ సుమారు 4 లక్షల రూపాయలు ఆస్తి నష్టం జరిగినట్లు ఫైర్ ఆఫీసర్ నాగేశ్వరరావు తెలిపారు. వివరాలను పరిశీలించగా అనుమోలు నాగేశ్వరరావుకు సంబంధించిన పొగాకు బార్నీని అనుమోలు రమణారెడ్డి లీజుకు తీసుకొని బార్నిని సాగించుకున్నాడు. మంగళవారం ఉదయం బార్నిలోని పొగాకు కర్రలు కాలే గొట్టాల మీద పడడంతో బార్నిలోని పొగాకు, బార్ని కడ్డీలు, కర్రలు, గొట్టాలు పూర్తిగా దగ్ధమైనట్లు తెలిపారు. రైతులు ఫైర్ స్టేషన్ కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వగా ఫైర్ స్టేషన్ వాళ్ళు వచ్చేలోపు పూర్తిగా దగ్ధమైనట్లు తెలిపారు. ఫైర్ సిబ్బంది ప్రభాకరరెడ్డి, కోటేశ్వరరావు,రవికుమార్, భాష పాల్గొని మంటలను పూర్తిగా ఆపేశారు.



# కుష్టి వ్యాధి సర్వేలో పాల్గొన్న ఆశ వర్కర్

**దుగ్గిరాల, మేజర్ న్యూస్**



జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమాన్ని దుగ్గిరాల గ్రామంలోఆశ వర్కర్లు నడుంబిగించారు. ఈ నెల 20 నుండి వచ్చేనెల రెండు వరకు కొనసాగే నిర్మూలన కార్యక్రమంలో భాగంగా దుగ్గిరాల ఒకటిలో ఇంటింటికి తిరిగి కుష్టి వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమంను ఆశా వర్కర్ స్వరూపరాణి సర్వే నిర్వహిస్తున్నారు. చర్మంపై స్పర్శ లేని మచ్చలు, మందమైన మెరిసే. జిడ్డుగల చర్మం, చెవులపై, వీపుపై ఎదపై నొప్పిలేని బొడిపెలు కనుబొమ్మలు కనురెప్పలు వెంట్రుకలు రాలిపోవడం, కనురెప్పలు మూతబడి పోవడం, ముక్కు దెబ్బడ ముక్కులో నుండి రక్తం కారడం, కాళ్లు చేతులు తిమ్మిర్లు లేక జోములు కలిగి ఉండటం, అరచేతులు అరికాళ్ళలో స్పర్శ కోల్పోవడం, చల్లని లేదా వేడి వస్తువులను గుర్తించక పోవడం, చేతిలో నుండి వస్తువులు జారిపోవడం, కాళ్లకు చెప్పులు జారిపోవడం, తెలియకుండానే చేతులు, కాళ్లలో బొబ్బలు రావడం తదితర లక్షణాలున్న వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆశా వర్కర్ స్వరూప రాణి తెలిపారు.

## తురకపాలెంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

**మాచవరం, మేజర్ న్యూస్**



మాచవరం మండలంలోని తురక పాలెం గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారిని కే.రామమ్మ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కంది పంటను పరిశీలించి ఆకు చుట్టుపురుగు, మారుక మచ్చల పురుగు యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రబీలో కంది, వరి, పొగాకు, మొక్క జొన్న మొదలయిన పంటలు వేసిన రైతు సంబంధిత రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించి తప్పనిసరిగా ఈ పంట నమోదు చేయించుకుని, ఈ కేవైసీ చేయించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు వై. కృష్ణవేణీ, మాజీ సర్పంచ్ మాబు వలి గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

## పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహించాలంటున్న పశువుల యజమానులు

**దుగ్గిరాల, మేజర్ న్యూస్**

దుగ్గిరాల మండలంలోని పలు గ్రామాలలో పశుఆరోగ్య శిబిరాలను నిర్వహించాలంటూ పశువుల యజమానులు కోరుకుంటున్నారు. మండలంలోని పశువుల వైద్యశాలలు ఉన్నప్పటికీ పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం లేదని తద్వారా పశువులు అనారోగ్యానికి గురువుతున్నాయంటూ పశువుల యజమానులు లబోదిబోమంటున్నారు. మండల పరిధిలోని గ్రామాలలో మేకలు, గొర్రెలు ఎద్దులు, ఆవులు ,దూడలు అధికంగా ఉన్నందున పశువుల ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలంటూ కోరుకుంటున్నారు. పశువుల ఆరోగ్య శిబిరాలు నిర్వహించి నట్టల నివారణ, చూడు పరీక్షలు నిర్వహించాలని తరచుగా వచ్చే వ్యాధులను నయం చేసేందుకు అవకాశం ఉంటుందంటూ పశువుల యజమానులు వైద్యశాల సిబ్బందిని కోరుకుంటున్నారు. దూడల్లో నట్టల నివారణ, ఎద్దులు, గేదెల నట్టల నివారణ, మేకలు గొర్రెలు నట్టలనివారణ సూడి పరీక్షలు నిర్వహించి తగు మందులను ఇవ్వాలని పశువైద్యశాలలో మందులను పశువులకు ఇవ్వడం లేదని తరచుగా మందులు రాసి అంగళ్ళలో కొని తెచ్చుకోమంటున్నారని పశువుల యజమానులు ఆవేదన చెందుతున్నారు ఇప్పటికైనా వైద్య సిబ్బంది తక్షణమే స్పందించి మండల గ్రామాల్లో పశు వైద్య శిబిరాలను నిర్వహించాలంటూ మండల గ్రామాలలోని పశువుల యజమానులు కోరుకుంటున్నారు.

## పశు ఆరోగ్య శిబిరాలు సద్వినియోగం చేసుకోండి

▸▸ డాక్టర్ వెంకటేశ్వరరావు



**మాచవరం, మేజర్ న్యూస్**

పశు ఆరోగ్య శిబిరాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యశాల అధికారి డాక్టర్ కే వెంకటేశ్వర్ అన్నారు. మండలంలోని గాంధీ నగర్ లో మంగళవారం ఉచిత పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 20 నుండి ఈ నెల 31వ తేదీ వరకు ఈ శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. మండలంలోని రెండు గ్రూపులుగా ఏర్పడి మొర్జంపాడు పశు వైద్యాధికారి డాక్టర్ వి రాము, మాచవరం బస్సు వైద్యశాల అధికారి డాక్టర్ కే వెంకటేశ్వరా ఆధ్వర్యంలో మంగళవారంతో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు ముగిసాయని ఆయన అన్నారు. గొర్రెల లోనట్ట నివారణ 200, దూడల్లో నటన నివారణ 32, చూడి పరీక్షలు 8, గేదలు, ఎద్దులలో నట్ట నివారణ 18 పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందజేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులుయారసి నరేంద్ర , స్థానిక నాయకులు ప్రసాద్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నాగ శ్రీను రాయల్ ఆధ్వర్యంలో రూ.5 లక్షల చెక్కు అందజేత

**వినుకొండ, మేజర్ న్యూస్:**



జనసేన క్రియాశీలక సభ్యుల బి.రాంబాబు కుటుంబానికి ప్రమాద బీమా చెక్కును జనసేన పార్టీ పిఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్, నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త కొంజేటి నాగ శ్రీను రాయల్ చేతుల మీదగా రూ.5 లక్షల చెక్కును బాధితులు కుటుంబాలకి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం జనసేన పార్టీ అధికార ప్రతినిధి పారెళ్ల అభిమన్యు(సభ్యత్వ వాలంటీర్) కుటుంబ సభ్యులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర విద్యార్థి యువసేన వార్షికోత్సవ మహాసభలో పాల్గొన్న చీఫ్ విప్ జీవీ

**వినుకొండ మేజర్ న్యూస్**





వినుకొండ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థుల ఒక వాట్సాప్ సందేశం రాష్ట్రం మొత్తం ఇంటర్‌కూ మధ్యాహ్న భోజనం పున:ప్రారంభానికి కారణమైందన్నారు ప్రభుత్వచీఫ్‌విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. తనకు పిల్లలు పంపిన ఆ సందేశంపై మానవత్వంతో స్పందించి తక్షణం జూనియర్ కళాశాలల్లోనూ విద్యార్థుల ఆకలి తీర్చిన మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. వినుకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం అమలు చేసినందుకు మంత్రి లోకేష్, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులుకు అభినందనలు తెలుపుతూ మంగళవారం సభ, రాష్ట్ర విద్యార్థి యువసేన వార్షికోత్సవ మహాసభ నిర్వహిం చారు. కళాశాల మైదానంలో రాష్ట్ర విద్యార్థి యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన అభినందన సభలో జీవీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయ లును విద్యార్థి సంఘం నాయకులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ జీవో నంబర్-77 ద్వారా ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం రద్దు చేసిన దుర్మార్గుడు జగన్ అన్నారు. పీజీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్‌ను అలానే తొలగించి తీరని అన్యాయం చేశాడన్నారు. ఏం రోగం వచ్చిం దని విద్యార్థులకు పెట్టే మధ్యాహ్న భోజనం ఆపారని ప్రశ్నించారు. లక్షల కోట్లు దోచుకోవడమే ఆలోచించారు గానీ.. పిల్లల నోటికాడి కూడు ఆపకూడదనే జ్ఞానం లేకుండా పోయిందన్నారు. అన్యాయం జరిగిందని ఎవరైనా గళమెత్తితే తప్పుడు కేసులు పెట్టి వేధించారని, అందుకే విద్యార్థిలోకం ఆ నియంతను ఇంటికి సాగనంపారన్నారు. సీఎం చంద్రబాబు స్వర్ణాంధ్ర ప్రదేశ్ కోసం, 5ఏళ్లలో 20 లక్షలమంది ఉద్యోగాల కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా పవన్ కల్యాణ్ గ్రామాల్లో అభివృద్ధికి బాటలు వేస్తున్నారని అన్నారు. భవిష్యత్‌లో కూడా రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం కొనసాగుతుందని, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. విద్యార్థి నాయకుడు రవికుమార్ రాష్ట్ర విద్యార్థి యువసేనను రోడ్డెక్కించి విద్యార్థుల కోసం పోరాడినందుకు అభినందనలు తెలిపారు. అనంతరం మాట్లాడిన రాష్ట్ర విద్యార్థి యువసేన అధ్యక్షుడు రవికుమార్ పేదవిద్యార్థులకు న్యాయం చేస్తుందన్నందుకు, ఇంటర్ విద్యార్థులకు తిరిగి మధ్యాహ్న భోజనం అందిస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. అందుకోసమే రాష్ట్రవిద్యార్థి యువసేన వార్షికోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు.

## మందా కృష్ణ మాదిగ కు పద్మశ్రీ అవార్డు కేటాయించడం పట్ల హర్షం

**మంగళగిరి, మేజర్ న్యూస్:**



మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మందా కృష్ణ మాదిగకు భారత ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు కేటాయిం చడం పట్ల ఎంఆర్పీఎస్ నేతలు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం నగరంలోని కొత్త బస్టాండ్ సెంటర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ఎదుట మందా కృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి చందోలు విక్టర్ పాల్ మాదిగ, ఎంఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు కలకోటి నాగేశ్వరావు మాదిగ మాట్లాడుతూ...మందా కృష్ణ మాదిగ 30 సంవత్సరాలుగా ఎన్నో ఉద్యమాలు చేపట్టారని గుర్తు చేశారు. ఎంఆర్పీఎస్ అంటే కుల ఉద్యమంలా కాకుండా ఒక సామాజిక న్యాయ పోరాట సమితిగా మందా కృష్ణ మాదిగ పోరాటం చేసి ఫలాలను సాధించారన్నారు. మందకృష్ణ మాదిగ సేవలను గుర్తించి పద్మశ్రీ అవార్డు కేటాయించడం పట్ల వారు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ సీనియర్ నాయకులు అద్దెపల్లి నాగేశ్వరావు, పాతకోటి భాస్కర్, గుంటూరు మహిళా అధ్యక్షురాలు ఏసుప్రభు, గుంటూరు జిల్లా గౌరవ అధ్యక్షురాలు గుండెమీద నాగేంద్ర మాదిగ, రాజేష్ మాదిగ, కొండలు, ఆదామ్, యాకోబు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాకు విశేష స్పందన



**మంగళగిరి, మేజర్ న్యూస్:**

మంగళగిరి - తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం డాన్ బోస్కో ఇంగ్లీష్ మీడి యం పాఠశాలలో దిశ డాన్ బోస్కో సేవా విభాగం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన జాబ్ మేళా కు విశేష స్పందన లభించింది. ఈ జాబ్ మేళాలో వివిధ రంగాల్లో ప్రావీణ్యం సాధించిన హీరో, హెట్రో, వరుణ్ మోటార్స్, నెక్సన్ తదితర కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో దిశ డాన్ బోస్కో సేవా విభాగం నిర్వాహకులు ఫాదర్ పి జీవన్, బి సాగర్ రాజు, ఫాదర్ జి చిన్నప్ప, ఫాదర్ పీకే జోస్, ఎస్ మర్రెడ్డి, ఫాదర్ కేఎస్ జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన జెండా దిమ్మెను తొలగించటం దారుణం

**ముప్పాళ్ళ, మేజర్ న్యూస్ :**

జనసేన పార్టీ జండా దిమ్మెను ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా కూల్చటం అమానుషం దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని నియోజకవర్గ సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏదైనా ప్రభుత్వ కార్యక్రమాలకు అడ్డం వచ్చినప్పటికీ తమకు తెలియజేసి ఉంటే దిమ్మెను ఇంకొక చోటికి తరలించే వాళ్ళం కానీ ఇలా ఎటువంటి సమాచారం ఇవ్వకుండా కూల్చడం అనేది సమంజసం కాదని జనసైనికుల మనోభావాన్ని దెబ్బతీసే విధంగా ఏకపక్షంగా ప్రవర్తించవద్దని అని పేర్కొన్నారు.




18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

## పశు పోషణ రైతాంగానికి అదనపు ఆదాయం : మాజీమంత్రి ప్రత్తిపాటి

**యడ్లపాడు, మేజర్ న్యూస్:**





రాష్ట్ర రైతాంగానికి అదనపు ఆదాయం అందించాలన్న సదుద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం మేలు జాతి లేగ దూడల పోషణ దిశగా అన్నదాతల్ని ప్రోత్సహిస్తోందని మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తి పాటి పుల్లారావు తెలిపారు. మండల కేంద్ర మైన యడ్లపాడులో ఏపీ పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ సంయుక్తంగా నిర్వహించిన మేలుజాతి లేగ దూడల ప్రదర్శన కార్యక్రమానికి మాజీ మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో తొలుత లేగ దూడలు,గొర్రెలు, మేకల్ని పరిశీలించిన మాజీమంత్రి కొన్నింటికి స్వయంగా టీకాలు వేసి, వాటి ఆరోగ్యంపై అధికారుల్ని ఆరాతీశారు. ఎక్కువ పాలదిగుబడి సాధిస్తున్న రైతులను పేరుపేరునా ప్రశంసించి వారికి బహుమతులు అందచేశారు. అనంతరం గ్రామస్తుల్ని, రైతుల్ని ఉద్దేశించి మాట్లాడారు. రైతులు వ్యవసాయాన్ని ఎంత శ్రద్ధగా, పట్టుదలతో చేస్తున్నారోఅదేవిధంగా పశుపోషణ చేపట్టాలని ప్రత్తిపాటి సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యసేవలు, వెటర్నరీ మందులు ఉచితంగా అందజేస్తున్న విషయాన్ని రైతులు గ్రహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఉపసంచాలకులు పి.రామారావు, సహాయ సంచాలకులు టీ.శ్రీనివాసరావు, జి.రామ్మోహన్ రావు, డాక్టర్ రాధాకృష్ణ, జనసేన ఇంచార్జి తోట రాజా రమేష్, మండలటీడీపీ అధ్యక్షులుకామినేని సాయిబాబు,మండల టిడిపి నాయకులుకుర్రా రత్తయ్య, పోపూరి రాఘవరావు, పొపురి రామారావు, వెంకట రతయ్య, అధికారులు డాక్టర్‌లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## కూటమి సహకారంతోటే గ్రేటర్ వినుకొండ అభివృద్ధి అన్న చీఫ్ విప్ జీవి

**వినుకొండ మేజర్ న్యూస్**





ప్రజా సమస్యలపై వినుకొండ మున్సిపాలిటీలో క్షేత్రస్థాయి వార్డు పర్యటనలు ముఖ్యమంత్రి చంద్రబాబు, మున్సిపల్ శాఖమంత్రి నారాయణ సహకారంతో వినుకొండ పట్టణాన్ని గ్రేటర్ వినుకొండగా, రాష్ట్రంలో ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాతామన్నారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. భవిష్యత్ అవసరాల మేరకు పట్టణాన్ని నలువైపులా విస్తరిస్తామని, ఆగిపోయిన అమృత్ మంచినీటి పథకం, అర్బన్ హౌసింగ్‌ను యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తామన్నారు. ఎన్టీఆర్ అర్బన్ హౌసింగ్ లబ్దిదారులకు 6నెలల్లో పూర్తిచేసిన ఇళ్లు అందిస్తామన్నారు. సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మంగళవారం వినుకొండలో పలు వార్డుల్లో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పర్యటించారు. స్థానిక 23, 31, 32 వార్డుల్లో పర్యటించి స్థానిక సమస్యలు తెలుసుకున్నారు. డ్రైనేజీ, రోడ్లపై వచ్చిన అర్జీలు పరిష్కరించాలని అధికారు లు, మున్సిపల్ ఛైర్మన్‌కు సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వినుకొండ పట్టణం చుట్టుపక్కల పంచాయతీల పరిధిలో ఉండి అభివృద్ధి కోసం ఎదురుచూస్తున్న ప్రాంతాలన్నింటి నీ గ్రేటర్ పరిధిలోకి తీసుకుని వస్తామన్నారు. మంచినీరు, రోడ్లు, ఇతర సౌకర్యాల కోసం స్థానిక ప్రజల నుంచి ఉన్న వినతుల మేరకే ఆ నిర్ణయం తీసుకుంటున్నామన్నారు. త్వరలోనే పట్టణాని కి అవుటర్ రింగ్ రోడ్డు కూడా రానుందన్నారు. 5 లక్షల జనాభా వినుకొండలో ఉన్నా ఇబ్బంది లేకుండా ఎన్నెస్పీ కాలనీలో స్టేడియం, పార్కు, స్విమ్మింగ్‌పూల్, షాదీఖానా అన్ని నిర్మాణాలు చేపడతామన్నారు. జగన్ నిర్వాకం కారణంగా నాడు ఏసియన్ బ్యాంకు నుంచి వచ్చిన 3వేల కోట్లు నిధులు మురిగిపోయాయన్నారు. నాడు అర్బన్ హౌసింగ్ వెంకయ్యనాయుడు రాష్ట్రానికి లక్షల ఇళ్లు ఇచ్చారని, వాటిల్లో వినుకొండకు 4వేలకు పైగా తీసుకువచ్చామని తెలిపారు. కానీ వైకాపా ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే నిర్వకం కారణంగా అన్నీ ఎక్కడివక్కడే ఆగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. శాశ్వత మంచినీటి పథకం కోసం రూ.159 కోట్లు తెస్తే దానిని అటకెక్కించారని వాపోయారు. ఇప్పుడు అవన్నీ పూర్తిచేస్తామని కొత్తగా ఇళ్లు కూడా అందిస్తామన్నారు. పట్టణాల్లో 2సెంట్లు, పల్లెల్లో 3సెంట్ల స్థలాలకు త్వరలోనే పట్టాలు ఇస్తామన్నారు. వినుకొండ పట్టణ పరిధిలోఇళ్లు కావాలి అనుకునే వారు మున్సిపల్ కమిషనర్‌ను కలిసి 2 రోజుల్లో దరఖా స్తులు ఇవ్వాలన్నారు. గ్రామాల్లో హౌసింగ్ అధికారుల్ని కలిసి వినతులు ఇవ్వాలన్నారు.

వినుకొండకు ఎన్నినిధులు కావాలన్నా ఇచ్చేందుకు సీఎం సుముఖంగా ఉన్నారని, పట్టణ అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా కలసి పనిచేద్దామన్నారు. రాష్ట్రంలో ప్రతిపేద వాడికి ఇల్లు ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పంగా తెలిపారు. వైకాపా ప్రభుత్వం పూర్తిగా అటకెక్కించిన అమరావతిని చంద్రబాబు తిరిగి ముందుకు తీసుకుని వెళ్తున్నారని.. కేంద్రం నుంచి రూ.15వేల కోట్లు నిధులు సాధించారన్నారు.. ఆంధ్రప్రదేశ్ రాజధాని అంటే ప్రపంచంలోనే గుర్తింపు ఉండేలా తీర్చిదిద్దుతున్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు.

## నల్ల తామరతో మిరపకు తీవ్ర నష్టం..

**- పల్నాడు జిల్లా ఉద్యాన శాఖ అధికారి సిహెచ్ వి రమణ రెడ్డి.**

**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్**



నల్ల తామర గత 3 సంవత్సరాలుగా మిరప పంటను ఆశించి నష్ట పరుస్తుందని దీన్ని సకాలంలో గుర్తించి నివారించుకోవాల్సిన అవసరం ఉందని పల్నాడు జిల్లా ఉద్యాన శాఖ అధికారి సిహెచ్ వి రమణ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రెంటపాళ్ల గ్రామంలో మిర్చి పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉష్ణోగ్రతలు 20 నుండి 30 డిగ్రీలు ఉన్నప్పుడే దీని ఉధృతి అధికంగా ఉంటుంది. ముఖ్యంగా డిసెంబరు నుండి ఫిబ్రవరి వరకు ఎక్కువగా ఉంటుందని వివరించారు.. దీని జీవిత చక్రం 4 దశలలో ఉంటుందని గ్రుడ్లు, లార్వదశ, ప్యూపా దశ, తల్లి పురుగు గా ఎదుగుతుందన్నారు.దీనిని నివారించడానికి 4 దశాలలోనూ నివారణా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు.. గ్రుడ్ల దశ, లార్వదశ, ప్యూపా దశ, తల్లి పురుగులు నీలి రంగుకు ఆకర్షితమై జిగురు అట్టలకు అంటుకొని చనిపోతాయన్నారు. పై 4 దశలలో నివారణ చేసుకొని చివరిగా పురుగు మందులను పిచికారి చేసుకోవాలన్నారు. మండల ఉద్యాన శాఖ అధికారి డి.నవీన్, గ్రామ వ్యవసాయ సహాయకుడు,అమర్ ఫణీంద్ర, రైతులు పాల్గొన్నారు.

## తపాలా శాఖను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కృషి

**-కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్**

**- కుంచనపల్లి, యర్రబాలెం పోస్ట్ ఆఫీస్ ల పరిశీలన**

**తాడేపల్లి, మేజర్ న్యూస్:**



తపాలా శాఖను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కృషి చేయనున్నట్లు గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. మంగళగిరి నియోజకవర్గంలోని కుంచనపల్లి, యర్రబాలెం గ్రామాల్లోని పోస్ట్ ఆఫీసు కార్యాలయాలను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ తపాలా శాఖ బలోపేతానికి ఎన్నో వనరులు అందుబాటులో ఉన్నాయని, కాస్ట్ సెంటర్ నుంచి ప్రాఫిట్ సెంటర్ గా ఎలా చేయాలనే అంశంపై నేడు పరిశీలన చేయడం జరిగిందన్నారు. తపాలా శాఖకు ప్రస్తుతం రూ. 13 వేల కోట్లు ఆదాయం ఉంటే, ఖర్చులు రూ. 35 వేల కోట్లు ఉన్నాయని, ఈ క్రమంలో ప్రతి ఒక్క ఉద్యోగి శాఖ ఉన్నతికి కృషి చేయాలని చెప్పారు. ఉద్యోగుల నుంచి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. తపాలా శాఖ ఉద్యోగుల జీతాలు, ఇన్సెంటివ్ లు, ఇన్సూరెన్స్ లు ఎలా అమలు జరుగుతున్నాయని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ఆకుల జయ సత్య, తాడేపల్లి మండల ప్రెసిడెంట్ అమర సుబ్బారావు, తాడేపల్లి మండల జనసేన అధ్యక్షుడు సామాల నాగేశ్వరరావు, టీడీపీ గ్రామ అధ్యక్షుడు కానుగోలు కోటేశ్వరరావు, మంగళగిరి నియోజకవర్గ పరిశీలకులు సత్యనారాయణ, గ్రామ అధ్యక్షురాలు అరుణ, తపాల శాఖ అధికారులు కే.ప్రకాష్, డి ఎస్ వి ఆర్ మూర్తి, యు. యలమందయ్య పాల్గొన్నారు.

## బీసీ కులగణన చేపట్టాలని ఫిబ్రవరి 9న జరిగే నిరసన ర్యాలీని జయప్రదం చేయండి : కేసన శంకరరావు

**గుంటూరు, మేజర్ న్యూస్ :**



కేంద్ర ప్రభుత్వం 2025లో జరుపతలపెట్టిన జాతీయ స్థాయి జనగణనతో పాటే బీసీ కుల జనగణన జరపాలని, మండల్ సిఫారసులు అమలు చేయాలని, బీసీలకు రక్షణ చట్టం కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక లాడ్జిసెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి మార్కెట్ సెంటర్లోని జ్యోతిరావు పూలే విగ్రహం వరకు జరిగే నిరసన ర్యాలీలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు, బీసీ కుల సంఘ నాయకులు, రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీ ప్రజా ప్రతినిధులు, బీసీ ప్రజానీకం పాల్గొని విజయవంతం చేయాలని ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు, జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర యువజన అధ్యక్షుడు కుమ్మర క్రాంతికుమార్ పిలుపునిచ్చారు. సోమవారం నిరసన ర్యాలీకి సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓబీసీల సాధికారతకు సమగ్ర కులగణన తప్పనిసరిగా జరపాల్సిందేనన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఓబీసీకి చెందిన వారైనప్పటికీ కులగణన చేపట్టుటకు అయిష్టత చూపెడుతూ మీనమేషాలు లెక్కిస్తున్నారని ధ్వజమెత్తారు. పంచాయితీ ఎన్నికలు రాకముందే కులగణాంకాలు చేపట్టి జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎన్డీఏలో కీలకపాత్ర పోషిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేంద్రంలో 33 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, ఉపాధ్యక్షులు మల్లె ఈశ్వర్ రావు, రాష్ట్ర కో ఆర్డినేటర్ బ్రహ్మానంద శర్మ, బీసీ నాయకులు కోలా అశోక్, కొల్లూరి హనుమంత రావు, పారెపల్లి మహేష్, శివరాం బాబాజీ, రామకృష్ణ, ఉప్పుటూరి పేరయ్య, శ్రీకాంత్, వెంకట్రావు, నాగుల్ మీరా, ఆలా శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## పశువైద్యశిబిరాలు పాడి రైతులకు ఎంతో ప్రయోజకరం

**ఈపూరు, మేజర్ న్యూస్:**



గ్రామాల్లో నిర్వహిస్తున్న పశువైద్య శిబిరాలు పాడి రైతులకు ఎంతో ప్రయోజకరమని పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పయ్యావుల శ్రీనివాసమూర్తి అన్నారు. మండల కేంద్రమైన ఈపూరు నందు మంగళవారం ఉచిత పశు ఆరోగ్య వైద్య శిబిరాన్ని టిడిపి నాయకులు బెల్లంకొండ సైదులు రాపర్ల మురళి బొల్లా సుబ్బారావు ముద్ద నాగలక్ష్మయ్య ముందుగా గో పూజ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ శిబిరాల్లో ఉచిత పశు వైద్యులచే ఉచిత వైద్యం తో పాటు తేలికపాటి శస్త్రచికిత్సలు నిర్వహించడం జరుగుతుందని ఎదకు రాని, చూలు కట్టని పశువుల గర్భకోశ వ్యాధులకు పరీక్షలు చేయటం జరుగుతుందని గొర్రెలకు ఉచితంగా బొబ్బ వ్యాధి నివారణ టీకాలు అందిస్తారన్నారు. అనంతరం సమర్ధ కాసాక అసిస్టెంట్ డైరెక్టర్ పయ్యావుల శ్రీనివాస్ మూర్తి మాట్లాడుతూ పశుపోషణ ఖర్చులు తగ్గించి ఆర్ధికంగా అండగా ఉండేదుకు శిబిరాలు, సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉచిత పశు ఆరోగ్య శిబిరాల ద్వారా పశువులు, మేకలు, గొర్రెలు, కోళ్లకు ఉచితంగా వైద్యం అందించనున్నామని అంతేకాకుండా తేలికపాటి శస్త్రచికిత్సలు, ఎదకు రాని, చూడి కట్టని, ఇతర గర్భ కోశవ్యాధులకు పరీక్షలు నిర్వహించి తగిన వైద్యం అందిస్తామని పాడి రైతులకు తెలియజేశారు. పశువులకు వ్యాధి నిరోధక టీకాలను ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది పాడి రైతులు గ్రామస్తులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ 58వ రోజు ప్రజాదర్బార్ లో విన్నపాల వెల్లువ



తాడేపల్లి,మేజర్ న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రాష్ట్ర మంత్రి నారా లోకేష్ చేపట్టిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి విన్నపాలు వెల్లువెత్తాయి. మంగళవారం ఉండవల్లి లోని మంత్రి లోకేష్ నివాసంలో జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా పలువురు బాధితులు మంత్రిని కలిసి దరఖాస్తులను అందజేశారు. భూమిపై హక్కులు కల్పించాలని, వృద్ధాప్య, వితంతు, ఒంటరి పెన్షన్ అందించాలని, అర్హతకు తగ్గ ఉద్యోగ అవకాశం కల్పించాలని, వైద్యానికి ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలంటూ రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఉండవల్లిలోని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ 58వ రోజు ప్రజాదర్బార్ కు తరలివచ్చి విన్నవించారు. ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించిన మంత్రి.. ఆయా సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తామని వారికి భరోసా ఇచ్చారు. పలు విజ్ఞప్తుల పరిష్కారానికి అప్పటికప్పుడే సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

## గ్రామ రెవిన్యూ సహాయకుల మండల అధ్యక్షులు గా రవి

**మాచవరం, మేజర్ న్యూస్**



మాచవరం మండల గ్రామ రెవెన్యూ సహాయకుల మండల కమిటీ సమావేశం స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి పలనాడు జిల్లా అధ్యక్షులు షేక్ బందగీ సాహెబ్ పాల్గొని నూతన కమిటీ నీ ఎన్నుకోవడం జరిగింది. మాచవరం మండల అధ్యక్షు లు గా వి.రవి, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసరావు ను ఎన్నుకున్నారు. మండలంలోని వీఆర్ఏలు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌ను ఘనంగా సత్కరించిన జనసేన నాయకులు

**వినుకొండ, మేజర్ న్యూస్:**



గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవా పురస్కారన్ని పల్నాడు జిల్లాలో ఉత్తమ మున్సిపల్ కమీషనర్ గా సుభాష్ చంద్రబోస్ ని ఎంపిక చేసి పురస్కారంతో సత్కరించింది ప్రభుత్వం అవార్డుని పల్నాడు జిల్లా కలెక్టర్ చేతులు మీదగా అందుకున్న శుభ సందర్భంగా కమిషనర్ ని కలిసి దుశ్శాలువతో ఉమ్మడి గుంటూరు జిల్లాజనసేన పార్టీ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి,వినుకొండ మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ నక్క రమణరావు ఘనంగా సత్కరించారు. ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ ప్రోగ్రాం కమిటీ మెంబర్ యాదాల వెంకటేష్ జనసేన పార్టీ సీనియర్ నాయకులు తుమ్మా అనిల్ కుమార్ పాల్గొన్నారు.

# రెండు గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం

**ముప్పాళ్ల, మేజర్ న్యూస్ :**

రైతులు మొక్కజొన్న పైరులో కాండం తొలిచే పురుగు నివారణ కొరకు కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు ఎకరానికి 4 కేజీలు మొక్క మొవ్వలో వేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి సూచించారు. మంగళవారం మండల పరిధిలోని భట్లూరు గ్రామంలో పొలం తెలుస్తోంది కార్యక్రమం జరిగింది. పంటల పరిశీలన అనంతరం ఆయన రైతులతో మాట్లాడుతూ కాండం తొలిచూపు నివారణకు పై పాటుగా కోరాజెన్ 60 ఎం ఎల్.ఎకరానికి పిచికారి చేసుకోవాలని సూచించారు. మొక్కజొన్న పైరు ప్రస్తుతం 40-50 రోజుల దశలో ఉన్నది అదే విధంగా కత్తెర పురుగును గమనించినట్లై ఈ మామెక్టిన్ బెంజోయేట్ 80 గ్రా లేదా తయోమెథాక్సామ పురుగు మందును పై పాటుగా పిచికారి చేసుకున్నట్లైతే పురుగును సమర్థ వంతంగా నివారించుకోవచ్చు అని తెలియజేసారు. రైతులు తప్పని సరిగా ఈ పంట నమోదు చేయించు కోవాలని సూచించారు. ఈ పంట నమోదు చేయించుకోవటం ద్వారా ప్రభుత్వం వారు చేపట్టే కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు తమ ఉత్పత్తులను అమ్ముకోవచ్చని తెలియజేసారు.

**ముప్పాళ్ళలో...**

మండలంలోని చాగంటివారిపాలెం, లంకెలకూరపాడు



గ్రామలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో పంట సాగు యాజమాన్యం, పెట్టుబడి విధానం గురించి వ్యవసాయ సహాయకులు యం. శైలజ వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎరువుల యాజమాన్యం అధికంగా ఎరువులు వాడకూడదు అని తెలియచేశారు. మనం వేసిన ఎరువును మొక్కకి అందించే మైకోరైజ, వి ఏ ఎం, కె ఎస్ బి వంటి వాటిని వాడాలని తెలియచేశారు. మొక్కజొన్న శెనగ, వరి వేసిన రైతులు పంట నమోదు చేయించుకోవాలని తెలియచేశారు. కార్యక్రమంలో యం.యస్.కె.యం.సుభాని ఆయా గ్రామ రైతులు, నాయకులు పాల్గొన్నారు.

## డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ లపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టండి

### పారిశుధ్యం,అభివృద్ధి పనులను పరిశీలించిన కమిషనర్



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**

గుంటూరు నగరంలో వార్డ్ సచివాలయాల వారీగా డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ లపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని, తమ రోజువారీ పర్యటనల్లో ట్రేడ్ లైసెన్స్ లను కూడా తనిఖీ చేస్తామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ప్రజారోగ్య అధికారులు, కార్యదర్శులకు స్పష్టం చేశారు. మంగళవారం కమిషనర్ వసంతరాయ పురం, శారదా కాలనీ, రెడ్డిపాలెం, ఇన్నర్ రింగ్ రోడ్ తదితర ప్రాంతాల్లో పర్యటించి, మస్టర్ పాయింట్స్ తనిఖీ, పారిశుధ్య పనులు, అభివృద్ధి పనులను పరిశీలించి, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత వసంతరాయపురం మస్టర్ పాయింట్ ని తనిఖీ చేసి, కార్మికుల, కార్యదర్శుల హాజరుని పరిశీలించి, సెలవుల రిజిస్టర్ లేక పోవడం గమనించి, తక్షణం రిజిస్టర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రజారోగ్య కార్మికులకు ఇప్పటికే డెప్యుటేషన్లు రద్దు చేశామని, వారికి ఎఫ్ఆర్ఎస్ ద్వారానే జీతాలు ప్రాసెస్ చేయాలని స్పష్టం చేశారు. కార్యదర్శులు మస్టర్ సమయానికి విధులకు రావాలని, పారిశుధ్య నిర్వహణ విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వసంతరాయ పురం రిజర్వాయర్ ని పరిశీలించి, నిర్దేశిత గడువు మేరకు ప్రతి నెల రిజర్వాయర్ ని శుభ్రం చేయాలని ఏఈని ఆదేశించారు. అనంతరం రెడ్డిపాలెం రోడ్ విస్తరణ పనులను తనిఖీ చేసి, త్వరలో శంకర్ విలాస్ ఆర్ఓబి పనులు ప్రారంభించడం జరుగుతుందని, పనుల వలన ట్రాఫిక్ రెడ్డిపాలెం రోడ్ కి మళ్లించే అవకాశం ఉన్నందున విస్తరణ పనులు వేగంగ చేపట్టాలని పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. విస్తరణ పనులు క్లియర్ గా జరిగిన ప్రాంతంలో రోడ్ నిర్మాణ పనులను చేపట్టాలని ఈఈ ని ఆదేశించారు. పర్యటనలో సిఎంఓహెచ్ డాక్టర్ అమృతం, సిటి ప్లానర్ రాంబాబు, డిసిపి సూరజ్ కుమార్, డిఈఈలు కళ్యాణరావు, రమేష్ బాబు, ఏసిపి మల్లికార్జున, ఆర్ఓ రవి కిరణ్ రెడ్డి, ఎస్ఎస్ ఆయుబ్ ఖాన్, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## శ్రీ సువర్చలా సమేత ప్రసన్న ఆంజనేయస్వామి రథోత్సవం



**పిడుగురాళ్ళ, మేజర్ న్యూస్:**

పట్టణంలోని సువర్చలా సమేత శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి కళ్యాణ రథోత్సవం కనుల పండుగగా జరిగింది. భక్తులు తెల్లవారు జామున నుంచే స్వామివారి దర్శనాల కోసం పురవీధిలలో కిటకిటలాడింది. దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో సువర్చలా సమేత శ్రీ ఆంజనేయస్వామి కళ్యాణం నిర్వహించిన అనంతరం మహా అన్నదానాన్ని ప్రారంభించారు. కొలువైయున్న సువర్చలా సమేత ప్రసన్నాంజనేయ స్వామి వారి రథోత్సవం కళ్యాణోత్సవం, 18వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్ర మాల్లో శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు, యరపతి నేని నిఖిల్ పాల్గొన్నారు. అనంతరం ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం నుండి ఆంధ్ర బ్యాంక్ సెంటర్ వరకు నిర్వహించిన రథోత్సవం ఊరేగింపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యరపతినేనీ మాట్లాడుతూ పల్నాడు ప్రాంతంలో విశిష్టమైన రోజు ఈ రోజు విశిష్టమైన,బృహత్కరమైన ప్రసన్నాంజనేయ స్వామి రథోత్సవంలో పాల్గొనడానికి వచ్చిన భక్తులందరికీ స్వామివారి ఆశీస్సులు ఉండాలని, అందరి కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని,నియోజకవర్గంపై ఆ స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, బీజేపి, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ, పాఠశాలను పరిశీలించిన కలెక్టర్



**నరసరావు పేట, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు మంగళవారం రాజుపాలెం మండలంలో పర్యటించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఎంపీపీ పాఠశాలకు కో లోకెట్ చేసిన అంగన్ వాడీ కేంద్రాన్ని సందర్శించారు. పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటించారు. పాఠాలు అర్థమవుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. స్టడీ మెటీరియల్ ను చక్కగా వినియోగించుకుని విద్యార్థులంతా వందశాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యాస స్థాయిలను పరీక్షించారు. పాఠశాలలో రికార్డులు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని పరిశీలించారు. జిల్లా కలెక్టర్ పర్యటనలో డీఈవో చంద్రకళ, సత్తెనపల్లి ఆర్డీవో రమణా కాంత్ రెడ్డిలు పాల్గొన్నారు.

## దేవుని సన్నిధిలో.. సంపూర్ణ సంతోషం

### స్థిర హృదయముతో ప్రభువుని హత్తుకోవాలి



**పెదకాకాని మేజర్ న్యూస్ :** ఏసుప్రభు మనకు బహుమతి అయి ఉన్నారు, దేవుని సన్నిధిలో అడుగుపెట్టిన ప్రతి ఒక్కరికి సంపూర్ణ సంతోషం లభిస్తుందని బైబిల్ మిషన్ అధ్యక్షులు, మహోత్సవాల కన్వీనర్ రెవరెండ్ .జె. శామ్యేల్ కిరణ్ అన్నారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎదుట మహోత్సవాల ప్రాంగణంలో వేయబడిన పందిరిలో ఫాదర్ ఎం దేవదాసు అయ్యకు దేవుడు బయలపరిచిన 87వ బైబిల్ మిషన్ మహోత్సవాలు మంగళవారం మూడో రోజుకు చేరుకున్నాయి. మహోత్సవాల కన్వీనర్ రెవరెండ్ జె. శామ్యేల్ కిరణ్ వాక్యోపదేశం కొనసాగిస్తూ... ప్రతి ఒక్కరు ప్రభువుని స్థిర హృదయంతో హత్తుకొనడం ద్వారా మనలో ఉన్న మాలిన్యం తొలగి పరిపూర్ణ వ్యక్తులుగా మారతామన్నారు. నేటి సమాజంలో నిరాశ, నిరుత్సాహం, అభద్రతాభావం వంటి అంశాలతో అనేకమంది ప్రజలు మనోవేదనతో ఉన్నారని తెలిపారు. బైబిల్ గ్రంథంలో ఉన్న బర్నబా అవలంబించిన ఉత్తమ లక్షణాలను, లక్ష్యాలను భక్తులకు ఉదహరించి ఆయన తెలిపారు. మంగళవారం సాయంత్రం, రేవరెండ్ జే. వినోద్ కుమార్, పాస్టర్లు జి శామ్యూల్, వి. సతీష్ బాబు తదితరులు దైవ సందేశాలు అందించారు.

# తపాలా శాఖ ఆర్థికంగా బలోపేతం కావాలి

### కుంచనపల్లి, యర్రబాలెం పోస్ట్ ఆఫీస్‌ల పరిశీలన

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



"తపాలా శాఖను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఎన్నో వనరులు అందుబాటులో ఉన్నాయి. కాస్ట్ సెంటర్ నుంచి ప్రాఫిట్ సెంటర్‌గా ఎలా చేయాలి అనే అంశంపై నేడు పరిశీలన చేశాం. గ్రౌండ్ రియాల్టీ తెలుసుకునేందుకు ఉద్యోగుల నుంచి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నాం." అని గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పారు. మంగళగిరి నియోజకవర్గం లోని కుంచనపల్లి ఎర్రబాలెం గ్రామాల్లో గల పోస్ట్ ఆఫీస్ లను పెమ్మసాని గారు మంగళవారం పరిశీలించారు. ఉద్యోగుల జీతాలు, ఇన్సెంటివ్ లు ఎలా అందుతున్నాయి! ఇన్సూరెన్స్‌లు ఎలా జరుగుతున్నాయి! అని సిబ్బందిని అడిగి తెలుసు కున్నారు. ఉద్యోగులతో మాట్లాడుతూ తపాలా శాఖకు ప్రస్తుతం రూ. 13 వేల కోట్లు ఆదాయం ఉంటే, ఖర్చులు రూ. 35 వేల కోట్లు ఉన్నాయని, ఈ క్రమంలో ప్రతి ఒక్క ఉద్యోగి శాఖ ఉన్నతికి కృషి చేయాలని చెప్పారు. కాగా పెమ్మసాని రాకను పురస్కరించుకొని తపాలా శాఖలకు వచ్చిన స్థానికులు స్పందిస్తూ తపాలా శాఖ అభివృద్ధికి పలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి తాడేపల్లి మండల ప్రెసిడెంట్ అమర సుబ్బారావు, తాడేపల్లి మండల జనసేన అధ్యక్షుడు సామాల నాగేశ్వరరావు, టిడిపి గ్రామ అధ్యక్షుడు కానుగోలు కోటేశ్వర రావు, మంగళగిరి నియోజకవర్గ పరిశీలకులు సత్యనారాయణ, గ్రామ అధ్యక్షురాలు అరుణ, అలాగే తపాల శాఖకు అధికారులైన సిపిఎంజి ఆంధ్రప్రదేశ్ సర్కిల్ కే.ప్రకాష్, పోస్ట్మాస్టర్ జనరల్ డి ఎస్ వి ఆర్ మూర్తి, సూపరింటెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ యు. యలమందయ్య తదితరులు పాల్గొన్నారు.

## తక్కువ బరువుతో పుట్టిన పిల్లలకు మెరుగైన వైద్యం అందజేస్తున్న కనుమూరి హాస్పిటల్



**గుంటూరు, మేజర్ న్యూస్ :** తక్కువ బరువుతో పుట్టిన నవజాత శిశువులకు మెరుగయిన చికిత్స అందిస్తూ వారి ఎదుగుదలకి కృషి చేస్తున్నామని స్థానిక కొత్తపేట కనుమూరి ఆసుపత్రి అధినేత డాక్టర్ కనుమూరి శ్రీనివాసరావు తెలిపారు. మంగళ వారం ఆసుపత్రి లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల ఆసుపత్రిలో చికిత్స ఇద్దరు కవల పిల్లలు 600 గ్రాముల బరువుతో పుట్టారని వీరిని అత్యంత జాగ్రత్త గా చిలకలూరిపేట నుంచి గుంటూరు కి తరలించామని తెలిపారు. దాదాపు మూడు నెలల పాటు పూర్తి స్థాయి లో చికిత్స అందించి వారు రెండున్నర కిలోల బరువు వచ్చేలా కృషి చేశామని తెలిపారు. నిర్ణీత సమయాని కన్నా ముందే డెలివరి కావడంతో పాటు అతి తక్కువ బరువుతో పుట్టిన కవలలు పూర్తి స్థాయి లో కోలుకునేలా వివిధ అంశాల్లో చికిత్సలు అందించినట్లు తెలిపారు. శిశు వైద్య నిపుణులు ఎ.వి.ఎన్. రాజా, డాక్టరు ప్రియాంక నేతృత్వంలో నవజాత శిశువులకు ప్రత్యేక వార్డు యేర్పాటు చేసినట్లు చెప్పారు. చిలకలూరిపేటలో కవలలను ప్రసవించిన హేమలతతో పాటు ఇద్దరు శిశువులకి డాక్టరు రాజా, డాక్టరు ప్రియాంక ఆద్వర్యంలో మూడు నెలలు చికిత్స అందించినట్లు తెలిపారు.


విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది, అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను. ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం, 5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను, 8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్, 11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి, 13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

జిల్లా ఇన్‌చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.



నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. నరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

పి. బాలు (చిన కొండయ్య) – బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777
జి.శ్రీనివాసరావు – గుంటూరు జిల్లా ఇన్‌చార్జి – సెల్ : 9959426987
ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) – స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466
జి.హిరన్మాయి (కన్నల్) – నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి – జిల్లా క్రైమ్ రిపోర్టర్
శేషగిరి రాజు – మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి – సెల్ : 8341408201
వై.ఏసుబాబు – గురజాల ఆర్సీ ఇన్‌చార్జి – సెల్ : 9701250872
బి.పూర్ణచంద్రరావు – సత్తెనపల్లి ఆర్‌సి ఇన్‌చార్జి – సెల్ : 9866246951
చెవుల రంగారావు – మెడికల్ రిపోర్టర్, గుంటూరు – సెల్ : 9490544635
యం.కృష్ణ – మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి – సెల్ : 9393309149
వి.రవికుమార్ – తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి – సెల్ : 99083 38200
డి. చైతన్య – వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి – సెల్ : 9381968453
వి.లూథర్ – నరసరావుపేట రిపోర్టర్ – సెల్ : 7799382078
జి.ఏలియా – ముప్పాళ్ళ రిపోర్టర్ – సెల్ : 9392231959
బి.సాంబశివరావు – రాజుపాలెం రిపోర్టర్ – సెల్ : 9949382676
రమేష్ – దుగ్గిరాల రిపోర్టర్ – సెల్ : 9866782780
ఎస్.వెంకటేశ్వర్లు – పెదకాకాని రిపోర్టర్ – సెల్ : 9948175840
కె.నాగరాజు – రిపోర్టర్, గుంటూరు – సెల్ : 7799881000
డి.రమేష్ – ఈపూరు రిపోర్టర్ – సెల్ : 9110734898
పి.లక్ష్మీనారాయణ – నూజెండ్ల రిపోర్టర్ – సెల్ : 9666474953
ఎస్.కె. రవూఫ్ – శావల్యాపురం రిపోర్టర్ – సెల్ : 7989434737
అక్కిరెడ్డి – నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ – సెల్ : 9849134987
బి.గురవయ్య – వినుకొండ క్రైం రిపోర్టర్ – సెల్ : 9908340426
వి.లక్ష్మీనారాయణ – రెంటచింతల రిపోర్టర్ – సెల్ : 8500079075
పి.వెంకటేశ్వర్లు – దుర్గి రిపోర్టర్ – సెల్ : 8185815858
టి.శ్రీకాంత్ – వెల్దుర్తి రిపోర్టర్ – సెల్ : 9912818723
పి.మణికంఠ – మాచర్లటౌన్ రిపోర్టర్ – సెల్ : 7013169885
ఎస్.డి.మహబూబ్ – మాచర్ల క్రైం రిపోర్టర్ – సెల్ : 9989124898
ఎం.కోటేశ్వరరావు – మాచవరం రిపోర్టర్ – సెల్ : 6303775169
డి.మల్లికార్జునరావు – యడ్లపాడు రిపోర్టర్ – సెల్ : 8309237441
రమేష్ – క్రోసూరు రిపోర్టర్ – సెల్ : 9493148828
ఎస్.విజయభాస్కర్ – గుంటూరు రిపోర్టర్ – సెల్ : 9440822538
షేక్ నాగూర్ – నకరికల్లు రిపోర్టర్ – సెల్ : 98489 26300
పి.ఆనంద్ – వినుకొండ రూరల్ రిపోర్టర్ – సెల్ : 8125125239
నాగరాజు – మంగళగిరి టౌన్ రిపోర్టర్ – సెల్ : 9032258913
రమేష్ – నరసరావుపేట రూరల్ రిపోర్టర్ – సెల్ : 7075942600
"నేటి దినపత్రిక సూర్య" ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు.